కాలువలకు మరమ్మతులేవీ..

- నీళ్లు సాఫీగా వెళ్లక అన్నదాతల పాట్లు
- ఆందోళనలు చేసినా పట్టించుకోని అధికారులు



నీటి కోసం తిరుమలగిరి ఈఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతులు(ఫైల్)



10ఎల్ కాలువకు స్వచ్ఛందంగా మరమ్మతు చేసుకుంటున్న రైతులు

అర్వపల్లి : ఎస్సారెస్పీ రెండోదశ పరిధిలోని 71డీబీఎం కాలువ కింద నిర్మించిన మైనర్, సబ్‌మైనర్ కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడికక్కడ కంపచెట్లతో నిండి అధ్వానంగా తయారయ్యాయి. 2008–2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో ఇక్కడ కాలువల నిర్మాణం జరిగింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు కాలువల మరమ్మతు చేపట్టలేదు. కేవలం కాలువలను నిర్మించడమే తప్ప నిర్వహణ లేకపోవడంతో మట్టితో పూడి, కంపచెట్లతో నిండాయి. దీంతో ప్రస్తుతం కాలువలకు నీళ్లు వదులుతున్నా ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. అలాగే గోదావరి జలాలు చివరి భూములకు అందని పరిస్థితి నెలకొంది. కొంతకాలంగా ప్రతి సీజన్‌కు గోదావరి జలాలు విడుదల చేస్తున్నారు. కానీ ఈ కాలువల్లో నీళ్లు సాఫీగా వెళ్లని పరిస్థితి నెలకొంది. నీళ్లు సరిగా రాక రైతులు ఇటీవల కాలువల్లో నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు.

స్వచ్ఛందంగా కాలువల మరమ్మతు..

జాజిరెడ్డిగూడెం మండలంలో ఎస్సారెస్పీ రెండోదశ కింద సుమారు 15వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. పర్సాయపల్లి నుంచి తిమ్మాపురం వరకు 71 డీబీఎం కాలువ నిర్మించడంతోపాటు దీనికింద మైనర్, సబ్‌మైనర్ కాలువలు ఏర్పాటు చేశారు. అయితే 71డీబీఎంతోపాటు మైనర్, సబ్‌మైనర్ కాలువలు కూడా కంపచెట్లతో అల్లుకపోయి మట్టితో పూడాయి. దీంతో నీళ్లు సాఫీగా రాక, చివరి భూములకు అందక రైతులు విరాళాలు వేసుకొని తాత్కాలికంగా మరమ్మతులు చేయించుకుంటున్నారు. ఇటీవల కొమ్మాల, కాసర్లపహాడ్, తిమ్మాపురం, సూర్యానాయక్‌తండాతోపాటు ఈ కాలువల నీళ్లు వెళ్లే పక్క మండలంలోని రైతులు కూడా కలిసి కాలువలకు స్వచ్ఛందంగా మరమ్మతు పనులు చేయించారు. ఇప్పటికైనా అధికారులు కాలువలను లైనింగ్ చేయించాలని, శాశ్వతంగా మరమ్మతు పనులు చేపట్టి నీళ్లు సాఫీగా వెళ్లేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వచ్ఛందంగా మరమ్మతు చేయించుకున్నాం



10ఎల్ మైనర్ కాలువకు నీళ్లు రాకపోవడంతో నిరసన కార్యక్రమాలు చేపట్టాం. అయినా ఎవరూ స్పందించకపోవడంతో రైతులమే విరాళాలు వేసుకొని తాత్కాలికంగా మరమ్మతు చేయించుకున్నాం. శాశ్వతంగా లైనింగ్ చేయించి నీళ్లు వచ్చేలా చూడాలి.

– గోసుల శంకర్, రైతు, కొమ్మాల

ప్రతిపాదనలు పంపాం



71 డీబీఎం కాలువతోపాటు మైనర్ కాలువల లైనింగ్, మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. నీళ్లు కాలువలకు వెళ్లేలా తమకు అవకాశం ఉన్న మేర చర్యలు తీసుకుంటున్నాం.

– హరిస్వరూప్, నీటిపారుదలశాఖ ఏఈ

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

భానుపురి : మద్దిరాల మండలం రామచంద్రపురం గ్రామ కార్యదర్శి పుష్ప అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన పలువురు సోమవారం గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ఆరేళ్లుగా పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పుష్ప గ్రామస్తులకు తప్పుడు సమాచారం ఇస్తూ గ్రామసభలను నిర్వహిస్తోందన్నారు. తాను చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకుగాను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులతో గ్రామసభ తీర్మానాలు చేయిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను నిర్లక్ష్యం చేసిందని, బీఆర్‌ఎస్ ఏజెంట్‌గా పని చేస్తోందని, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, అనిత, తిరుమలేష్, ప్రమీల, సత్యనారాయణ, నాగయ్య, శివకృష్ణ, కొమరయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. సోమవారం గ్రామస్తులతో కలిసి ఆమెపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు పంచాయతీ కార్యదర్శిని రామచంద్రపురం నుంచి వేరొక గ్రామానికి బదలీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : గౌడ కులస్తులకు చెల్లించాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను వెంటనే ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్ట విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని నశింపేటలో సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తాటి చెట్టు ఎక్కే ప్రతి గౌడకు 18 సంవత్సరాలు నిండగానే ఐడీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని అన్నారు. తాటిచెట్టు ఎక్కే ప్రతి ఒక్కరికీ సేఫ్టీ మోకుల కిట్టు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిత్తలూరు నారాయణ, లింగయ్య, తాడూరి సైదులు, తాళ్లపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎస్‌ఐగా పదోన్నతి పొందిన ఏఎస్‌ఐకి సన్మానం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : ఇటీవల ఏఎస్‌ఐ నుంచి ఎస్‌ఐగా పదోన్నతి పొందిన ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన డేగల శ్రీనివాస్‌ను సోమవారం మండల కేంద్రంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డేగల కృష్ణ, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గునగంటి శ్రీనివాస్, జలగం మల్లేష్, బోళ్ల వెంకట్ రెడ్డి, పందిరి మాధవరెడ్డి, బొలికొండ భిక్షం, ఆవుల సింహాద్రి, గునగంటి వెంకన్న, ఎల్లాగౌడ్, ముత్యాల సతీష్, షాపుద్దీన్, ప్రవీణ్, అబ్బగాని మధు, వారాల వంశీ పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నెమ్మికల్ గ్రామంలో మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాట్లాడారు. సామాజిక న్యాయ ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి ఏబీసీడీ వర్గీకరణ సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జగన్, మండల కార్యదర్శి కార్తీక్, సీనియర్ నాయకులు సైదులు, పవన్, మహేష్, మల్లయ్య, ఎల్లయ్య, గురవయ్య, నాగయ్య, భిక్షం పాల్గొన్నారు.

క్రెడాస్ సేవలు వినియోగించుకోవాలి

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారి (పూల సెంటర్ ప్రాంతం)లో సోమవారం క్రెడాస్ మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రెడాస్ కంపెనీ సీఈఓ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ అన్ని రకాల ఔషధాలపై 20శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. క్రెడాస్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

నూతనకల్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం దిర్శనపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాచకొండ లక్ష్మిఅయోధ్య, పాండవుల లింగయ్య, పిల్లలమర్రి అశోక్, గంటా మల్సూర్, మధుసూదన్, రామకృష్ణ, లక్ష్మారెడ్డి, దూప్లా, రవి, జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్స్ డే



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి : జాతీయ ఎలక్ట్రీషియన్స్ డేను సూర్యాపేట పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్ కుమార్ మాట్లాడారు. అనంతరం యూనియన్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అలీ, షేక్ నబి, బరిసెట్టి శ్రీనివాస్, సోమయ్య, పోరెడ్డి విఠల్‌రెడ్డి, సట్టా మధు, జానయ్య, రమేష్, బ్రహ్మాచారి, వంశీ, జయపాల్ రెడ్డి, సత్యనారాయణ, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి సన్మానం



వైద్యాధికారిని సన్మానిస్తున్న నాయకులు

నడిగూడెం : ఉత్తమ వైద్యాధికారిగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారం పొందిన మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అఖిలను సోమవారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, నాయకులు దాసరి శ్రీనివాస్, దున్నా రవి, మేకల వీరబాబు, ఎండీ.జలీల్, బుడే సాహెబ్, దున్నా ప్రవీణ్ కుమార్, సైదులు, అభిమన్యు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు సన్మానం



అన్నపూర్ణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు



తిరుమలగిరి : సన్మానం పొందుతున్న తిరుమలగిరి మున్సిపల్ పాలకవర్గం సభ్యులు

సూర్యాపేట : మున్సిపల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం వారికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి, తనకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి, మున్సిపల్ అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఈఈ కిరణ్, డీఈ సత్యరావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్‌ఐ గౌస్, టీపీఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్‌ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పని చేశాం

తిరుమలగిరి : మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పని చేశామని తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసినందున సోమవారం మండల కేంద్రంలో కమిషనర్ మణికరణ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయరాములు, వైస్ చైర్మన్ కేఠడి సరళాయాదవరెడ్డి, మాజీ కౌన్సిలర్లను పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.



భానుపురి : సన్మానం పొందుతున్న సూర్యాపేట మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



సూర్యాపేటటౌన్: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం



తుంగతుర్తి : బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ

సూర్యాపేటటౌన్ : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం పట్టణ ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్‌నేరాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ భగవాన్ మాట్లాడారు. యువత ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురికావొద్దని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దని తెలిపారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని సూచించారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం కళాజాతా సభ్యులు తమ ఆట పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పోలీసు సిబ్బంది రాంబాబు, సాయికుమార్, రవి, ప్రసాద్, కళాబృందం సభ్యులు ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహా సంగ్రామ సభ పోస్టర్ ఆవిష్కరణ



అర్వపల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు–వెయ్యి గొంతుకల మహా సంగ్రామ సభ పోస్టర్లను సోమవారం అర్వపల్లిలో పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆపేదిలేదని చెప్పారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగే ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నక్కల సురేందర్, నర్సింహ, రాజు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సైదులు, మస్తాన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాధర్నా విజయవంతం చేయాలి



మద్దిరాల : మాట్లాడుతున్న రజాక్



తుంగతుర్తి : మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి : నల్లగొండలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగే రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుడిపాటి వీరయ్య, మల్లేపాక రాములు, తడకమళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : నల్లగొండలో మంగళవారం జరిగే రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. సోమవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. మహాధర్నాకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు కడారి నరేష్‌యాదవ్, బైరబోయిన పెద్దయ్య, రాజలింగం, వెంకన్న, ప్రభు, సంతు, శ్రీకాంత్, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు, వాయిదాలతో ప్రజలను మోసం చేస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కుందూరు విష్ణువర్దన్‌రెడ్డి, కోడి శ్రీనివాస్, జిలకర చంద్రమౌళి, వడ్లాణం మధుసూదన్, సుధీర్‌రెడ్డి, నర్సయ్య, బీఎస్ ముదిరాజ్, దామెర్ల వెంకన్న, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ కోరారు. సోమవారం దోసపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల పక్షాన నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మేకల శ్రీనివాస్, జగన్, వరికుప్పల రాము, గద్దల వెంకన్న, పర్వతం నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించవద్దని కలెక్టర్‌కు వినతి

అర్వపల్లి: అర్వపల్లిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించే యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ సోమవారం సూర్యాపేటలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. అలాగే సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, జాతీయ రహదారుల విభాగం అధికారులకు వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. ఇక్కడ ఎలాంటి అవసరం లేని బ్రిడ్జిని నిర్మించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

అర్వపల్లి : సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చారి అన్నారు. కొమ్మాల గ్రామానికి చెందిన దూదిగామ వీరయ్య కుటుంబానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా మంజూరైన రూ. 60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం దూదిగామ రవికి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు భాషపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో లక్ష డబ్బులు, వేల గొంతులు ఫణిగిరి గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అందె మహేష్, ఉపాధ్యక్షుడిగా పండి విజయ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర అల్లయ్య, కార్యదర్శిగా కొమిరే సాగర్, కోశాధికారిగా కడారి మహేష్, సంయుక్త కార్యదర్శులుగా అందె మధు, కడారి క్రిష్ణ, సలహాదారులుగా కొమిరే వెంకన్న, ఆకారపు శ్రీకాంత్, మాగి వెంకటేష్, ఎర్ర రఘు, అందే నరేష్, పండి మహేష్, అందే సురేష్, ఎర్ర లతీఫ్, పోడేటి నాగరాజు, మామిడి నరేష్, మామిడి రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అందే మహేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు, వెయ్యి గొంతులు కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష డప్పులు, వేల గొంతులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్, మండల అధ్యక్షుడు వంగూరి నరేష్, మండల కోశాధికారి మామిడి శ్రవణ్‌కుమార్, తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ట్రాన్స్‌జెండర్ అధ్యక్షులు నిహారిక మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో కిష్టయ్య పాత్ర మరువలేనిది



జాజిరెడ్డిగూడెంలో కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



మాచిరెడ్డిపల్లిలో ఈదుల గణేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

అర్వపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధనలో సుతారపు కిష్టయ్య చేసిన పోరాటం మరువలేనిదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, రిటైర్డు హెచ్‌ఎం, వినియోగదారుల సంఘం రాష్ట్ర నాయకుడు సుతారపు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, గుడిపల్లి సోమిరెడ్డి, బైరబోయిన సైదులు, ఎల్లెంల కొమిరెల్లి, బైరబోయిన రామలింగయ్య, జలేందర్, బింగి కృష్ణమూర్తి, పులిచర్ల ప్రభాకర్, కుంభం సత్తయ్య, సత్యం, సైదుల కిరణ్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నాగారం : నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదుల గణేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అలాగే వర్ధమానుకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బుర్ర వెంకటయ్య, గణపురం సోమయ్య, వడ్డే మల్లయ్య, కొండగడ్పుల ఎల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5,000ల చొప్పున మొత్తం ఐదు కుటుంబాలకు రూ.25,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పసుపులేటి వెంకట్‌రెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, ఎల్మకంటి సోమయ్య, బోయిని లింగమల్లు, కాశీ వెంకటేశ్వర్లు, ఈదుల రమేష్‌చంద్ర, వేముల రాంమూర్తి, వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి బహూకరణ



కీడా సామగ్రిని బహూకరిస్తున్న యువకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీహెచ్‌ఎస్‌కు సోమవారం గ్రామ యువత ఆధ్వర్యంలో సుమారు రూ. 20వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శేఖర్ మాట్లాడారు. గ్రామ యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా పాఠశాలకు క్రీడా సామగ్రిని బహూకరించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

'పరువు హత్య' కలకలం



సూర్యాపేటలో మాల బంటి హత్యను ఖండిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న మాల మహానాడు నాయకులు



ఆస్పత్రి మార్చురీ వద్ద రోదిస్తున్న మృతుడి తండ్రి దేవిడ్, అమ్మమ్మ



మార్చురీ వద్ద గుమికూడిన మృతుడి స్నేహితులు, బంధువులు

సంక్షిప్త సమాచారం

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి : కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో భాగంగా రైతు భరోసా సాయం రైతుల ఖాతాల్లో జమకావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఉయ్యాలవాడలో గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పాశం భాస్కర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పిట్టల రాంబాబు, సిరబోయిన వెంకన్న, బందెల నరేష్, తొట్ల అంజయ్య, పాశం వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, బందెల నాగరాజు, పిట్టల సతీష్, సోం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నిక్షయ శివిర్ వైద్యశిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని కుంచమర్తిలో సోమవారం అర్వపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 100 రోజుల నిక్షయ శివిర్ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బి. నగేష్ మాట్లాడారు. టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి సంక్రమించే విధానం, నివారణ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా పోషకాహారలోపంతో బరువు తక్కువగా ఉన్న 45మందిని గుర్తించి, వారి నుంచి తెమడ నమూనాలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. తెమడ పరీక్షలో క్షయవ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలపాటు ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లలిత, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, ఏఎన్‌ఎం నాగరాణి, ఆశాలు విజయ, నాగమ్మ పాల్గొన్నారు.